గ్రామాభివృద్ధిలో సర్పంచ్‌ల పాత్ర కీలకం

జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు

మాట్లాడుతున్న జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు

ముదిగొండ, ఫిబ్రవరి 5: బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిలో సర్పంచులది కీలక పాత్ర అని జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు అన్నారు. ఇటీవల పదవీ కాలం పూర్తయిన వల్లభి సర్పంచ్ పోట్ల కృష్ణకుమారి సన్మాన సభలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పల్లెల అభివృద్ధికి ఎంతో ప్రాధాన్యమిచ్చిందని, పల్లె ప్రగతి, వైకుంఠ ధామాలు, డంపింగ్ యార్డులు, పల్లె ప్రకృతి వనాలు, పల్లె అభివృద్ధికి ఎంతో చేశారని గుర్తు చేశారు. కార్యక్రమంలో సీడ్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, ఎంపీపీ సామినేని హరిప్రసాద్, జడ్పీటీసీ పుసుపులేటి దుర్గ, నాయకులు పోట్ల ప్రసాద్, పచ్చ సీతారామయ్య, రవి పాల్గొన్నారు.

దాడులకు పాల్పడిన అల్లరిమూక అరెస్టు

మామిళ్లగూడెం, ఫిబ్రవరి 5: ఖమ్మం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి ఆవరణలో జరిగిన దాడి ఘటనపై వివిధ సెక్షన్ల కింద 18 మంది నిందుతులపై కేసు నమోదు చేసి 11 మందిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఖమ్మం టూటౌన్ సీఐ బాలకృష్ణ సోమ వారం ఒక ప్రకటనలో తెలిపారు. మరో ఏడుగురు నిందుతులు పరారీలో ఉన్నారని, త్వరలోనే వారిని కూడా అరెస్ట్ చేస్తామని తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం.. ఖమ్మం రూరల్ మండలం కోదాడ క్రాస్ రోడ్డు సమీపంలో గల ఓ దాబాలో బిల్లు చెల్లించే క్రమంలో దామా నిర్వాహకులకు, ఖమ్మం నగరానికి చెందిన అల్లరి మూకతో మధ్యం గత శనివారం రాత్రి వివాదం జరిగింది. ఈ సమయంలో అక్కడే ఉన్న తెల్దారుపల్లికి చెందిన వ్యక్తులపై ఈ అల్లరిమూక దాడి చేసింది. ఈ ఘర్షణలో గాయపడిన తెల్దారుప ల్లికి చెందిన ఇనుప రాంబాబుకు గాయాలు కావడంతో అతడు జిల్లా ప్రధాన ఆసుప త్రిలో చికిత్స పొందుతున్నాడు. అతడిని పరామర్శించేందుకు వచ్చిన తెల్దారుపల్లి గ్రామా నికి చెందిన వినోద్, మహేశ్, కాళీచరణ్, సాయి, గోవర్ధన్, ఉదయ్.. తిరిగి వెళ్తున్న సమ యంలో వారిపై నెహ్రూనగర్, రేవతిసెంటర్, ముస్తఫానగర్, ధంసలాపురం కొత్తూరు తదితర ప్రాంతలకు చెందిన అల్లరిమూక కర్రలు, రాళ్లతో దాడి చేసింది. ఈ ఘటనలో వినోద్, మహేశ్, కాళీచరణ్‌లకు తీవ్ర గాయాలయ్యాయి. దాడులను అడ్డుకోబోయిన ఖమ్మం రూరల్ ఎస్ఐ సురేశ్‌పైనా అల్లరిమూక దాడి చేసింది. ఈ ఘటనపై నెల్లూరి వినోద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు 18 మందిపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. దాడిని అడ్డుకునేందుకు విధి నిర్వహణలో ఉన్న ఖమ్మం రూరల్ ఎస్ఐ సురేశ్ ప్రయ త్నించగా అతడిపై కూడా దాడి చేసి గాయపరిచారని అన్నారు. ఎస్ఐ సురేశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు తెలిపారు. అరెస్టయిన నిందితుల్లో ఖమ్మం నెహ్రూనగర్‌కు చెందిన కొల్లి ఉదయ్, కుమ్మరి విజేత, డుంగ్రోత్ హుస్సేన్, కొల్లి అభినయ్, రేవతి సెంటర్‌కు చెందిన పగిడికత్తుల ప్రశాంత్, చిలపాక వినయ్, బీకే బజా ర్‌కు చెందిన పేర్నాగి ఉపేందర్, ముస్తాఫానగర్‌కు చెందిన మందా సుబ్రహ్మణ్యం అలి యాస్ సుబ్బు అలియాస్ బాబు, ఖానాపురం బొడ్రాయి బజార్‌కు చెందిన బుడిగ అశోక్, ధంసలాపురం కొత్తూరుకు చెందిన గుంజులూరి వినోద్‌కుమార్ అలియాస్ వివేక్, గట్టయ్య సెంటర్‌కు చెందిన లింగపోగు దీలీప్‌లు ఉన్నట్లు వివరించారు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 5: మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న ఎరువుల దుకాణాల్లో సోమవారం కూసుమంచి ఏడీఏ విజయచంద్ర తనిఖీలు నిర్వహించారు. బిల్‌బుక్స్, స్టాక్ రిజిస్టర్లు, పీవోస్ మిషన్లను ఆయన తనిఖీ చేశారు. నిల్వల లెక్కలు సరిగా లేకపోతే సంబంధిత డీలర్లపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారి ఎన్.సీతారామరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కేంద్రానికి రైతుల బాగు పట్టదా?

- కేంద్ర మధ్యంతర బడ్జెట్‌లో అన్నదాతలను నిరాశ పరిచారు
- తెలంగాణ ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగిస్తే చూస్తూ ఊరుకోం
- లోక్‌సభ చర్చలో ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు

పార్లమెంట్‌లో మాట్లాడుతున్న ఎంపీ నామా నాగేశ్వరరావు

ఖమ్మం, ఫిబ్రవరి 5: 'కేంద్ర ప్రభుత్వానికి రైతుల బాగు పట్టదా?' అని ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు ప్రశ్నించారు. చివరికి ఇటీవలి కేంద్ర మధ్యంతర బడ్జెట్ లోనూ అన్నదాతలను నిరాశపరిచారని విమర్శించారు. అందులో వ్యవసాయ రంగానికి, రైతులకు మొండిచేయి చూపించారని దుయ్యబట్టారు. లోక్‌సభలో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం సందర్భంగా జరిగిన చర్చలో సోమవారం ఆయన మాట్లాడారు. ఇప్పటికీ గిట్టుబాటు ధర లేకుండా చేశారని, బడ్జెట్‌లో కనీస మద్దతు ధర అమలు గురించిన ప్రస్తావనే లేదని విమర్శించారు. కానీ దేశంలో ఎక్కడా ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా తెలంగాణలో గత ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యవసాయానికి, రైతుల సంక్షేమానికి పెద్దపీట వేశారని గుర్తుచేశారు. రైతుబంధు పథకం ద్వారా ఎకరాకు రూ.10 వేల చొప్పున రైతులకు పంటల పెట్టుబడి సాయం అందించిన ఘనత ఒక్క కేసీఆర్‌కే దక్కుతుం దని స్పష్టం చేశారు. వ్యవసాయాన్ని పండుగ చేసిన ఘనత కూడా ఆయనదేనని అన్నారు. అలాగే, విభజన హామీల అమలు విషయంలో కేంద్రం తెలంగాణ పట్ల తీవ్ర వివక్ష చూపుతోందని అన్నారు. విభజన చట్టాన్ని తెచ్చి పదేళ్లు కావస్తున్నా నేటికీ చాలా హామీలు అమ లుకు నోచుకోలేదని విమర్శించారు. దేశంలోనే అత్యధిక స్థాయిలో తెలంగాణలోనే ఆయిల్‌పాం పంట సాగవు తోందని అన్నారు. అయితే కనీస మద్దతు ధర లేక పోవడం వల్ల ఆయిల్‌పాం రైతులు తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కృష్ణానదిపై ఉన్న నాగార్జునసాగర్, శ్రీశైలం వంటి సాగునీటి ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించడం వల్ల తెలంగాణ సమాజానికి పెద్ద ఎత్తున నష్టం వాటిల్లు తుందని, అయినప్పటికీ అప్పగిస్తే తాము ఊరుకో బోమని ఎంపీ నామా అన్నారు. ఈ విషయంలో పునరాలోచన చేయాలని డిమాండ్ చేశారు.

ఎన్టీఆర్ విగ్రహ ధ్వంసం.. ఆటవిక చర్య..: ఎంపీ నామా

ఖమ్మం, ఫిబ్రవరి 5: ఎన్టీఆర్ విగ్రహాన్ని దండు గులు ధ్వంసం చేయడం ఆటవిక చర్య అని ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు అన్నారు. విగ్రహాన్ని ధ్వంసం చేసిన దండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఖమ్మం కరుణగిరి ప్రాంతంలోని రాజీవ్ స్వగృహలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలని సోమవారం ఖమ్మం సీపీ సునీల్‌దత్‌కు ఇచ్చిన ఫిర్యాదులో కోరారు. తెలుగు ప్రజల గుండెల్లో కొలువై ఉన్న స్వర్గీయ నంద మూరి తారక రామారావు విగ్రహాన్ని గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తు న్నట్లు చెప్పారు. విద్వేషాలు రెచ్చగొట్టేందుకే కొందరు ఇలాంటి దుర్మార్గపు చర్యకు పాల్పడినట్లుగా భావిస్తున్నా మని అన్నారు.

నులిపురుగుల నివారణతోనే మెరుగైన ఆరోగ్యం

- 12న చిన్నారులందరికీ ఆల్బెండజోల్ మాత్రలను తప్పకవేయాలి
- జిల్లా టాస్క్‌ఫోర్స్ కమిటీ సమావేశంలో కలెక్టర్ వీపీ గౌతమ్

మాట్లాడుతున్న కలెక్టర్ వి.పి గౌతమ్

ఖమ్మం/ మామిళ్లగూడెం, ఫిబ్రవరి 5: నులిపురుగుల నివారణతోనే సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని కలెక్టర్ వీపీ గౌతమ్ పేర్కొన్నారు. ఈ నెల 12న చేపట్టే జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం (నేషనల్ డివా ర్మింగ్ డే)పై వైద్య ఆరోగ్య, విద్య, సాంఘిక సంక్షేమం, మున్సిపల్, మహిళా శిశు సంక్షేమం, గిరిజన సంక్షేమం, పంచాయతీ, గ్రామీణాభివృద్ధి తదితర శాఖల అధికారు లతో నూతన కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన జిల్లా టాస్క్‌ఫోర్స్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లా డారు. జిల్లాలో 01-19 ఏళ్లలోపు బాలబాలికలకు నులి పురుగుల నివారణ మందు పంపిణీ చేసేందుకు అవస రమైన చర్యలను చేపట్టాలని సూచించారు. ఈ నెల 12న నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని నిర్వహిం చనున్నట్లు చెప్పారు. ప్రతి ఫిబ్రవరి, ఆగస్టు నెలల్లో ఏటా రెండు విడతలుగా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా ప్రతి చిన్నారికీ నులిపురు గుల నివారణ కోసం అల్బెండజోల్ మాత్రను తప్పక వేయించాలని సూచించారు. 01 నుంచి 19 ఏళ్ల మధ్య వయసున్న చిన్నారులు జిల్లాలో సుమారు 2,80,579 మంది ఉన్నట్లు చెప్పారు. వీరందరికీ నులిపురుగుల నివారణ కోసం అల్బెండజోల్ మాత్రలు సరఫరా చేసేలా ప్రణాళికను రూపొందించి అమలు చేయాలని సూచించారు. మాత్ర వేసుకోని వారిని గుర్తించి ఈ నెల 19న మాప్ అప్ రౌండ్‌లో వారికి కూడా మాత్రం అందించాలని సూచించారు. వివిధ శాఖల అధికారులు రాములునాయక్, వెంకటేశ్వర్లు, వీవీ అప్పా రావు, విద్యాచందన, రవిబాబు, సోమశేఖర శర్మ, కే.సత్యనారాయణ, హరికిషన్, సుమ, విజయలక్ష్మి, జ్యోతి, సైదులు, ప్రమీల, అరు ణకుమారి, అంజలి పాల్గొన్నారు.

గ్రీవెన్స్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

అర్జీదారులు ప్రజావాణిలో సమర్పించిన దర ఖాస్తులను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ వీపీ గౌతమ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. నూతన కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన గ్రీవె న్స్‌లో అర్జీదారుల నుంచి ఆయన వినతులు స్వీకరిం చారు. వాటిని పరిశీలించిన అనంతరం ఆయా సమ స్యల పరిష్కారం కోసం వాటిని సంబంధిత అధికారు లకు రిఫర్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ.. పరిష్కార స్వభావం కలిగిన సమస్యన్నింటినీ సత్వరమే పరిష్కరించాలని సూచించారు. కాగా ఆయా అర్జీదారులు భూ సమస్యలు, ఆసరా పింఛన్లు, ఎస్సీ కార్పొరేషన్ రుణాలు, దళితబంధు యూనిట్లు, ఉచిత విద్యుత్ సమస్యలపై వినతిపత్రాలు అందించారు. అద నపు కలెక్టర్ బీ.సత్యప్రసాద్, డీఆర్‌డీవో విద్యాచందన, ఆర్‌డీవో గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఫిర్యాదుపైనా క్షేత్రస్థాయి విచారణ

ప్రజాదివస్‌లో ఖమ్మం పోలీసు కమిషనర్ సునీల్‌దత్

ఫిర్యాదుదారులతో మాట్లాడుతున్న సీపీ సునీల్‌దత్

మామిళ్లగూడెం, ఫిబ్రవరి 5: బాధితుల ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో విచారణ జరిపి వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా ఆయా సమస్యలను చట్ట పరిధిలో పరిష్కారించాలని సీపీ సునీల్‌దత్.. సంబంధిత పోలీస్ అధికారు లను ఆదేశించారు. ప్రజాదివస్‌లో భాగంగా ఖమ్మంలోని పోలీస్ కమిషన రేట్‌లో సోమవారం ఏర్పాటు చేసిన గ్రీవేన్స్‌లో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బాధితుల నుంచి వినతులు స్వీకరించారు. వాటిని క్షుణ్ణంగా పరిశీ లించిన అనంతరం ఆయా సమస్యల గురించి బాధితులను అడిగి తెలుసు కున్నారు. కాగా, ఫిర్యాదుల్లో అధికంగా భూ వివాదాలు, కుటుంబ, వ్యక్తి గత సమస్యలతోపాటు ఆర్థిక లావాదేవీలు, భార్యాభర్తల సమస్యలవే ఉన్నాయి. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. ఫిర్యాదులపై విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.

భరోసా కేంద్రాన్ని పరిశీలించిన సీపీ..

లైంగికదాడికి గురైన బాధితురాలు ఫిర్యాదు చేసినప్పటి నుంచి కేసు ట్రయల్‌కు వచ్చే వరకూ, అలాగే పరిహారం ఇప్పించే వరకూ భరోసా సెంటర్ అండగా నిలుస్తుందని సీపీ సునీల్‌దత్ అన్నారు. ప్రభుత్వ ఆసుప త్రిలో ఆవరణలో ఉన్న భరోసా సెంటర్‌ను సోమవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. పోక్సో చట్టం పరిధిలోకి వచ్చే కేసుల్లోని బాధిత మహిళలను అక్కున చేర్చుకోవాలని సూచించారు. అనంతరం, లీగల్, మెడికల్, చిన్నా రుల కౌన్సెలింగ్ గదులు, స్టేట్‌మెంట్ రికార్డు సమావేశ గదులను సీపీ పరి శీలించి పలు సూచనలు చేశారు. సీసీఆర్‌బీ ఏసీపీ గణేశ్, సీఐ అంజలి, ఎస్ఐ స్రవంతిరెడ్డి, భరోసా బృంద సభ్యులు పాల్గొన్నారు.

కేఎంసీ గ్రీవెన్స్‌కు 23 అర్జీలు: కమిషనర్

అర్జీలు స్వీకరిస్తున్న కమిషనర్ ఆదర్శ్ సురభి

ఖమ్మం, ఫిబ్రవరి 5: ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో వివిధ సమస్యల పరి ష్కారానికి అర్జీలు ఇచ్చిన దరఖాస్తుదారుల సమస్యలకు వెంటనే పరిష్కారం చూపాలని కేఎంసీ కమిషనర్ ఆదర్శ్‌సురభి వివిధ శాఖల అధికారులను ఆదే శించారు. కేఎంసీలోని తన చాంబర్‌లో సోమవారం నిర్వహించిన గ్రీవె న్స్‌లో అర్జీదారుల నుంచి ఆయన దరఖాస్తులను స్వీకరించారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. అర్జీలకు వెంటనే పరిష్కారం చూపి దాని స్థితిని దరఖాస్తుదారుడికి తెలియజేయాలని సూచించారు. సోమవారం నాటి గ్రీవెన్స్‌లో మొత్తం 23 మంది వినతులు అందించినట్లు చెప్పారు. కాగా, గత గ్రీవెన్స్ ఫిర్యాదుల పరిష్కారం స్థితిగతుల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు.

యాక్సిస్ బ్యాంక్‌లో ఉద్యోగ అవకాశాలు

మామిళ్లగూడెం, ఫిబ్రవరి 5: జిల్లాలోని నిరుద్యోగ యువతకు యాక్సిస్ బ్యాంక్‌లో బిజినెస్ డెవలప్‌మెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పోస్టుల్లో అవకాశం కల్పిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి కొండపల్లి శ్రీరామ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్, ఖమ్మం ప్రాంతాల్లో 80 ఖాళీలు ఉన్నట్లు చెప్పారు. అభ్యర్థులను ఈ నెల 7 జాబ్‌మేళా ద్వారా ఎంపిక చేస్తా మని తెలిపారు. పదో తరగతి నుంచి డిగ్రీ వరకు చదువుకుని 18 నుంచి 28 ఏళ్ల మధ్య వయసు ఉన్న వారు అర్హులని చెప్పారు. ఆసక్తిగల వారు ఖమ్మం నగరంలోని టేకులపల్లి ఐటీఐ కళాశాలలో జరిగే ఇంటర్వ్యూకు ధ్రువీకరణ పత్రాలతో హాజరుకావాలని సూచించారు.

కనకం శారదకు నివాళి

నివాళులర్పిస్తున్న డీసీసీబీ చైర్మన్ కూరాకుల

ఖమ్మం వ్యవసాయం, ఫిబ్రవరి 5: ఇంటికి వచ్చిన అతిథులను అప్యా యంగా పిలిచే కనకం శారద మరణించడం అత్యంత బాధాకరమని డీసీ సీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, కేఎంసీ మేయర్ పునుకొండ్ల నీరజ అన్నారు. తెలంగాణ రాష్ట్ర సహకార బ్యాంకు ఉద్యోగుల అసోసియేషన్ అధ్యక్షుడు, డసీసీబీ మాజీ డైరెక్టర్ కనకం జనార్దన్‌రావు సతీమణి శారద ఇటీవల మరణించడంతో నగరంలోని గుర్రం జగన్‌మోహన్‌రావు ఫంక్షణ్ హోల్లో సోమవారరం ఆమె సంస్మరణ సభను నిర్వహించారు. ఈ సభకు కూరాకుల, నీరజ హాజరై శారద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. వివిధ పార్టీల నాయకులు, అసోసియేషన్ బాధ్యులు పోటు ప్రసాద్, పాశం నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

వాహనదారులు అన్ని పత్రాలు కలిగి ఉండాలి

ఆర్టీవో మహ్మద్ గౌస్‌పాషా

వాహన తనిఖీల్లో ఆర్టీవో మహ్మద్ గౌస్‌పాషా

కారేపల్లి, ఫిబ్రవరి 5: వాహనదారులు వాహనాలకు సంబంధించిన అన్ని రకాల పత్రాలను కలిగి ఉండాలని, లేనట్లయితే మోటార్ వెహికిల్ చట్టం కింద కఠిన చర్యలు తీసుకుంటామని ఖమ్మం ఆర్టీవో మహ్మద్ గౌస్ పాషా హెచ్చరించారు. మండలంలోని కారేపల్లిక్రాస్‌రోడ్, లీలతాపురం బస్ స్టేజీ వద్ద సోమవారం తెల్లవారుజామున ఆర్టీవో సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు చేపట్టారు. సరైన పత్రాలను లేని వాహనదారులకు జరిమానాలు విధించారు. ఈసందర్భంగా ఆర్టీవో మాట్లాడుతూ ఇల్లెందు-ఖమ్మం ప్రధాన మార్గం గుండా అక్రమంగా హైదరాబాద్‌కు లారీల ద్వారా ఇసుక రవాణా జరుగుతుందనే సమాచారంతో తనిఖీలు జరిపినట్లు చెప్పారు. కార్యక్ర మంలో వెహికిల్ ఇన్‌స్పెక్టర్లు తోట వరప్రసాద్, శంకర్‌నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పాలనలోనే పల్లెల అభివృద్ధి : మాజీ ఎమ్మెల్యే సండ్ర

సత్తుపల్లి రూరల్, ఫిబ్రవరి 5: బీఆర్ఎస్ పాలనలోనే పల్లెలు అభివృద్ధి చెందాయని, సర్పంచ్‌లకు, పదవులకు వన్నెతెచ్చి అభివృద్ధిబాటలో నిలిపింది గత ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆరేనని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. సోమవారం మండలంలోని గంగారం వాసు గార్డెన్స్‌లో పదవీ కాలం పూర్తయిన సర్పంచ్‌లను సత్క రించారు. ఈ సందర్భంగా సండ్ర మాట్లాడుతూ గత ఐదేళ్ల నుంచి పల్లెలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందా యని, ఎన్నో గ్రామపంచాయతీలకు ఉత్తమ పంచాయతీలుగా అవా ర్డులు లభించాయన్నారు. ప్రతి పంచాయతీలో సంక్షేమ పథకాలను నేరుగా ప్రజలకు అందించిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. కార్యక్ర మంలో ఎంపీపీ దొడ్డా హైమావతి, జడ్పీటీసీ కూసంపూడి రామారావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేశ్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే సండ్ర

పలు కుటుంబాలను పరామర్శించిన సండ్ర

పెనుబల్లి, ఫిబ్రవరి 5: మండలంలో ఇటీవల మృతిచెందిన, అనారో గ్యంతో అనారోగ్యంతో బాధపడుతున్న వారి కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య సోమవారం పరామర్శించారు. తొలుత వీఎం బంజరలో ఉంటున్న రిటైర్డు సీఐ జెన్నారెడ్డి నర్సింహా రెడ్డి సతీమణి విజయ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతుండగా వారిని పరామర్శించి ఆరోగ్య క్షేమాలను తెలుసుకున్నారు. పెనుబల్లిలో వార్డుమెంబర్ చిల్లపల్లి పద్మావతి గుండెపోటుతో మృతిచెందగా దశది నకర్మకు హాజరై ఆమె చిత్రపటానికి నివాళి అర్పించారు. పార్థసారధి పురంలో ఇటీవల ఆత్మహత్య చేసుకున్న యువకుడి కుటుంబాన్ని పరా మర్శించారు.

లూర్థుమాత గ్రోటో ప్రతిష్ఠ

వేంసూరు, ఫిబ్రవరి 5: మండలంలోని రామన్నపాలెం గ్రామంలో చర్చి వార్షికోత్సవ, లూర్థుమాత గ్రోటో ప్రతిష్ఠ కార్యక్రమాన్ని సోమ వారం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సండ్రను చర్చి ఫాస్టర్లు, నిర్వాహకులు సత్కరించారు.

బాల సరస్వతి కుటుంబానికి పరామర్శ

సత్తుపల్లి రూరల్, ఫిబ్రవరి 5: మండలంలోని తాళ్లమడ గ్రామా నికి చెందిన బాలసరస్వతి ఇటీవల మృతిచెందారు. విషయం తెలు సుకున్న మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య సోమవారం ఆమె నివాసానికి వెళ్లి సరస్వతి చిత్రపటానికి పూలమాల వేసి నివాళుల ర్పించి కుటుంబసభ్యులకు సంతాపం, సానుభూతి తెలిపారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేశ్, నాయకులు ఉన్నారు.

చర్చిని ప్రారంభించిన సండ్ర

సత్తుపల్లి, ఫిబ్రవరి 5: మండలంలోని రామానగరంలో నూతనంగా నిర్మించిన చర్చిని సోమవారం మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ప్రారంభించి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. అనంతరం బిషప్ సండ్రకు ఆశీర్వచనాలు అందజేశారు. దుకున్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు యాగంటి శ్రీనివాసరావు, క్రైస్తవ మత పెద్దలు, క్రైస్తవులు పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్షయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఖమ్మం-2 బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్ట్రర్ తనఖా చేయించుకొని **కాలంగి ఇమ్మానియేల్ బాబు** S/o: **జాన్, వయస్సు :** 48సం॥లు, **వృత్తి :** వ్యాపారం, **నివాసం :** ఇ.నెం. 5-1-136, ఎన్‌సీ ఆఫీస్ రోడ్డు, చర్చికాంపౌండ్,ఖమ్మం నగరం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి :

ఖమ్మం రిజిస్ట్రేషన్ జిల్లా, కూసుమంచి సబ్ జిల్లా, ఖమ్మం జిల్లా ప్రజాపరిషత్, కూసుమంచి సబ్ రిజిస్ట్రారు వారి అధికార పరిధిలో, రఘునాథపాలెం మండలం, కోయచలక గ్రామ పంచాయితీ పరిధిలోని, కోయచలక రెవిన్యూ గ్రామ సర్వే నెం. 17/అ/1/2, 17/అ/1, 18/అ, 17/అ/1/3, 17/అ/2, మరియు 18/అ మిం.లే. ప్లాటు నెం. 190, **డాక్యుమెంట్ నెం. 6571/2018,** విస్తీర్ణము : 172-22 చ॥గ॥ = 143-99 చ॥మీ॥ గల స్థిరాస్తి నివేశన భాళీ స్థలమునకు హద్దులు :**తూర్పు:** 30 అడుగుల ప్రపోజుడ్ రోడ్డు, **పడమర:** ప్లాటు నెంబరు : 191, **ఉత్తరం :** ప్లాటు నెంబరు : 189, **దక్షిణము :** ఆర్ & బి రోడ్డు.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

WANTED

★ త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.

NT-319429-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ

నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు

సెల్ : 9182777073

నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు

సెల్ : 9182777616

సంక్షిప్తం

గ్రామాల్లో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే మదన్‌లాల్

వైరారూరల్, ఫిబ్రవరి 5: మండలంలోని విప్పలమడక, లింగన్నపాలెం, గరికపాడు, కొండకొడిమ, రెబ్బవరం గ్రామాల్లో మాజీ ఎమ్మెల్యే మదన్‌లాల్ సోమవారం పర్యటించారు. విప్పలమడక గ్రామంలో ఇటీవల మృతిచెందిన అక్కిశెట్టి కృకిష్ణయ్య ఇంటికెళ్లి కృష్ణయ్య చిత్ర పటానికి నివాళి అర్పించారు. లింగన్నపాలెం గ్రామంలో వరలక్ష్మి దశదిన కార్యక్రమంలో పాల్గొన్నారు. గరి కపాడు గ్రామంలో ఇటీవల కాలు సర్జరీ చేయించుకున్న సంగీతనవు వెంకటేశ్వర్లు, కంటి ఆపరేషన్ చేయిం చుకున్న బిల్లా నర్సింహారావును పరామర్శించారు. గ్రామ మాజీ సర్పంచ్ ఏలీషా సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బాణాల వెంకటేశ్వరరావు, వైరా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ముళ్లపాటి సీతారాములు, దిశా కమిటీ సభ్యుడు కట్టా కృష్ణార్జున్‌రావు, వైరా టౌన్ అధ్యక్షుడు మద్దెల రవి, మాదినేని ప్రసాద్ నాయకులు పాల్గొన్నారు.

16న ఆటో కార్మికుల సమ్మె

పెనుబల్లి, ఫిబ్రవరి 5: కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 16న రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న ఆటో కార్మికుల సమ్మెను విజయవంతం చేయాలని సీపీఐ నాయకుడు చలమల విఠల్ పిలుపునిచ్చారు. సోమవారం వీఎం బంజరలోని చలమాల సూర్యనారాయణ భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట